19

# మానవ రూపం దాల్చుట

## యోహాను 1:14-18

*"మరియు ఆ వాక్యము శరీరధారియై, మరియు మనమధ్య నివసించెను ..." (యోహాను 1:14).*

అవతరించుట అనే ఆలోచన మనకు తల నొప్పి కలిగించును (అది ఏమంటే, దేవుడు మనలో ఒకడువంటివాడాయెను)! మానవుడు దేవుడు కావాలనుకుంటున్నాడు - అది, ఖచ్చితంగా మనకు అర్థమగుచున్నది. సర్వశక్తిమంతుడు, అనంతమైన, మార్పుచెందని; నిత్యుడైన దేవుడు మానవుడుగా ... ఒక నిస్సహాయమైన పసిబిడ్డగా అగుట మనకు అర్థం కానిది! దేవుడు మాత్రమే దీనిని ఆలోచించగలడు! ఆయన మాత్రమే దీనిని చేయగలడు! ఈ ఆశ్చర్యమైన వాస్తవము రెండు మరచిపోలేని వాక్యముల ద్వారా యోహాను సువార్తలో వ్యక్తపరచబడింది: "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను; ఆ వాక్యము శరీరధారియై మన మధ్యనివసించెను ..." (యోహాను 1:1, 14ఎ).

### దేవుని కుమారుడు మానవుడాయెను!

యేసు *మాత్రమే* దేవునికి మానవునికి మధ్యవర్తి (1 తిమోతి 2:5, 6). ఆయనే పరలోకమునుండి వచ్చిన జీవాహారము (యోహాను 6:48-58). దేవుని పరిశుద్ధ పర్వతము మీద దేవుడు యిలా చెప్పాడు, "... ఇదిగో ఈయన నా ప్రియకుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడి!" (మత్తయి 17:5; 2 పేతురు 1:17, 18 చూడు). నరావతారం అనేది "ఆశ్చర్యకార్యములలోకెల్ల ఆశ్చర్యకార్యం."

భౌతికమైన తల్లిని కలిగిన పరలోక కుమారుడు,
ఒక పరలోక తండ్రికి భౌతికమైన కుమారుడు,
మానవుడు కానంత దైవం,
దైవం కానంత మానవుడు.

యేసును క్రొత్తగా కనిపెట్టలేము. యేసునందు రక్షణ సత్యమును చుట్టబెట్టి మన మధ్య నడుచుటకు ఆయనను దేవుడు పంపించాడు! ఆయనను దేవుడని పిలిచిన లేక ఆరాధించిన వారినెవ్వరిని యేసు తిరస్కరించలేదు. క్రీస్తు శరీర రూపంలో, ఒక మానవుడుగా, రావడం అనునది లేఖనములోని ముఖ్యాంశం. యేసు *లోగోస్* -

జీవంగల దేవుని వాక్యం, శరీరధారియాయెను! యేసు దైవం అని మనం నమ్ముతాం, కాని దైవం మానవ యేసని కూడ నమ్మాలి!

క్రైస్తవ్యము చారిత్రికముగా అవసరమైనది. అది అధారములేని సందేశమునిచ్చే "పురాణాలలో ఒక పురాణ కథ" కాదు. సత్యములన్నిటిలో గొప్ప సత్యము ఏమనగా, యేసు మనలో ఒకడాయననునది, మనకు మాదిరిగా జీవించాడు, దేవుని సత్యమును మనకు బోధించాడు, మరియు మనలను దేవునియొద్దకు తెచ్చుటకు మనకొరకు చనిపోయాడు అనునదియే.

## కన్యకకు జన్మించుట

యేసు దేవత్వం కన్యకకు జన్మించిన దానితో తప్పనిసరిగా సంబంధం కలిగియుంది (మత్తయి 1:18-25). యేసు యొక్క తల్లిదండ్రులిద్దరు మానవులైవున్నట్లైతే, అప్పుడు ఆయన రక్తము మన రక్తమువలే విలువలేనిదై యుండును. ఆయన తనకుతానుగా పునరుత్థానుడై యుండడు లేక ఎవరినైనా పునరుజ్జీవింప చేసియుండడు. హూగో మెక్కార్డ్ ఇలా చెప్పాడు, "కన్యక ద్వారా జన్మించుట లేని క్రైస్తవ్యము, రక్తము ద్వారా రక్షణ లేని మరియు ఒక పునరుత్థానము లేని ఒక మతముగా ఉండును. అది ఈ జీవమునకు మట్టుకే సాంఘీక సువార్తగా తగ్గించబడును."[1]

మనుష్యుడు యేసు యొక్క దైవత్వముకంటే మానవత్వము యొద్ద బహుశా ఎక్కువగా ఆటంకపరచబడుచున్నాడు. మానవుడుగా ఉన్నప్పుడు, వేదిక మీద నాటకము వేయునట్లుగా, యేసు సాధారణ మానవ మనోభావాల ద్వారా వెళ్ళలేదు. తోటలో ఆయన ముఖమునుండి నిజమైన చెమట రక్తపు బిందువు వలె పడినది (లూకా 22:44). తనను గూర్చి ఆయనకు ఇష్టపడిన పేరు "మనుష్య కుమారుడు," అది ఎనభై కంటే ఎక్కువ మార్లు క్రొత్త నిబంధనలో ఉంది. యేసు యొక్క దేవత్వము, ఆయన యొక్క మానవత్వమునందు చక్కగా ప్రదర్శించబడినది.

కొన్ని సమయములలో సందేహముతో మనము శుభవార్తను తెలుపుదుము, అయినప్పటికి చెడ్డవార్తను ఒక్కోసారి మ్రింగివేయుదుము. పరిపూర్ణ సత్యమును మనము రుజువుపరచనక్కరలేదు. పరిపూర్ణ సత్యము దానికదే రుజువుపరచుకొనును. దేవుడు తనను ఎన్నుకోవాలని పరుగెత్తుటలేదు. ఆయన దేవుడు. అది సత్యము. ఈనాడు మతమునకు ప్రాథమికముగా అవసరమైనది సిద్ధాంతము, తత్వజ్ఞానము, మరియు సత్యము!

## యేసు మన ప్రభువు

శరీరధారియైన ఈ క్రీస్తునే ప్రభువుగా నియమించెను! పౌలు ఇలా వ్రాసాడు,

> అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును; ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసు క్రీస్తు ప్రభువని

ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీయులకు 2:9–11).

ప్రభువుగా ఆయన యొక్క అధికారము వాస్తవానికి చాలా సహజమైనది, అయినప్పటికి చాలా లోతైనది! దానిని గూర్చి ఆలోచించు: మనము దేవునికి ప్రార్థన చేస్తాం, మనము చూడలేని మరియు శరీరమునందు మనము చూడని ఆయన కుమారుని యొక్క తేజస్సు వలన పరలోకము వెళ్ళుటకు ఆశించుదుము. పైకి వెళ్ళు మార్గము క్రింద ఉన్నది; నింపబడుటకు మనము ఖాళీ చేసుకొంటాం. మంచిని చేయుటకు మనము తప్పును ఒప్పుకోవాలి. బలవంతులు బలహీనులు; పేదవారు ధనవంతులు. మనము జీవించుటకు చనిపోదుము మరియు పొందుటకు ఇచ్చెదము.

కల్వరి దగ్గర మధ్య సిలువ క్రీస్తుది కాదు – అది మనందరికి చెందినది, మరణించుట యేసు మనుష్యుడాయెననుటకు కారణమయింది. యేసు యొక్క నిత్య ప్రాముఖ్యతను యోహాను సువార్త వివరణ నొక్కి చెప్పుతుంది. పత్రికలు జీవించుటకు కావలసిన శక్తిని సిలువ కథ ఉన్న సువార్తలలో కనుగొనగలము.

ఈ సత్యము దేవుని యొక్క “ఆశ్చర్యమైన కృప”ను వ్యక్తపరచుచున్నది. నరావతారంలో యేసు మానవత్వముతో నిత్యత్వ సంబంధమును పెట్టుకొన్నాడు. మనం దేవుళ్ళం కాదు మరియు ఎప్పటికి కాలేము! యేసు పూర్తిగా విధేయుడైనాడు మరియు పూర్తిగా హెచ్చింపబడ్డాడు. ఆయన హెచ్చింపబడుట ఆయన యొక్క మానవత్వమును నాశనం చేయలేదు; బదులుగా, ఆయన మానవత్వమును మహిమపరచింది.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]“కుమారుడైన దేవుడు” అనే పుస్తకంలో “మన నిత్య రక్షకుడు” అనే హ్యూగో మెక్కార్డ్ గారి పాఠమును చూడు, *Truth for Today* (May 2000): 6.